నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

మంగళవారం 28 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 28, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12


# అందోల్‌లో ఒకే విడతలో అందరికీ దళితబంధు

**క్రాంతికిరణ్ గెలుపు..అందోల్ అభివృద్ధికి మలుపు**

అందోల్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. ప్రజల కోసం పనిచేసే కాంత్రికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం అందోల్ మండలంలోని డాకూర్ గ్రామ శివారులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. దళితులు అధిక సంఖ్యలో ఉన్న అందోలు నియోజకవర్గంలో దళితబంధు పథకాన్ని ఒకే విడతలో అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని దళితబంధు పథకాన్ని ఒకే విడతలో అంతటా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతలతో నియోజకవర్గంలో 1.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుతో అందోల్ భవిష్యత్, ప్రజల తలరాతలు మారుతాయని సీఎం కేసీఆర్ భరోసానిచ్చారు. అందోల్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని సీఎం హామీఇచ్చారు.

*– సంగారెడ్డి (నమస్తే తెలంగాణ)/ అందోల్, నవంబర్ 27*

- అందోల్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం
- కాంగ్రెసోళ్లకు సోయిలేదు....ఇకపై రాదు
- రైతుబంధు ఆపితే.. మన గెలుపు ఆగుతదా..
- 3న గెలుస్తాం.. 6న రైతుబంధు వేస్తాం
- కేసీఆర్ బతికుండగా రైతుబంధు ఆగదు..
- ఢిల్లీకి గులాంలు కావొద్దు...ఆలోచించి ఓటేయాలే..
- కాంగ్రెస్ పాలనలో అంతా ఆకలిచావులు.. కరువు కాటకాలే
- ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన 'దామోదర' సింగూరు జలాలు ఎందుకు ఇవ్వలేదు
- అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండలాలను సంగారెడ్డిలో కలిపే బాధ్యత నాదే..
- సేవాలాల్ జయంతిరోజు సెలవు ప్రకటిస్తాం




అందోల్ ప్రజాఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



అందోల్ : ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, మాట్లాడుతున్న క్రాంతి కిరణ్

-లోపలి పేజీల్లో..

# సంగారెడ్డికి ఐటీహబ్, మెట్రోరైల్

సంగారెడ్డికి మెట్రోరైలు, ఐటీ హబ్ తీసుకు వస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. సోమవారం సంగారెడ్డి పట్టణంలోని తారా కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రోరైలు వస్తుందని, అక్కడ నుంచి సంగారెడ్డి పట్టణానికి మెట్రోరైలు తీసుకు వస్తామన్నారు. సంగారెడ్డి నియోజవర్గంలో పెద్దఎత్తున కాలుష్యరహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్నందున సంగారెడ్డి నియోజకవర్గానికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతలతో జిల్లా మొత్తం సస్యశ్యామలం అవుతదన్నారు. సంగారెడ్డి అభివృద్ధి చెందాలంటే సామ్యుడు, ప్రజలకు అందుబాటులో ఉండే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సీఎం పిలుపునిచ్చారు.

*– సంగారెడ్డి(నమస్తే తెలంగాణ)/ సంగారెడ్డి, నవంబర్ 27*

- సంగారెడ్డిలో పెద్ద సంఖ్యలో కాలుష్యరహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం
- ప్రజా ఆశీర్వాద సభలో ప్రకటించిన సీఎం కేసీఆర్
- గత ఎన్నికల్లో చింతాను ఓడిస్తే అలగలేదు... ఈ ఎన్నికల్లో అలిగేటట్లు చేయకండి
- నేను మీబిడ్డను..సంగారెడ్డితో నాది ప్రత్యేక అనుబంధం..
- సంగారెడ్డి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తా..
- చింతా కోరిక మేరకు సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఇచ్చాను
- సంగారెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

-లోపలి పేజీల్లో..





సంగారెడ్డి : ప్రజా ఆశీర్వాద సభకు భారీగా వచ్చిన ప్రజలు, మాట్లాడుతున్న చింతా ప్రభాకర్